

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 13, నవంబర్ 2024 పేజీలు: 04

# కార్యకర్తలే కాంగ్రెస్‌కి పట్టుగొమ్మలు

- పెద్దవంగర మండల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం
- గ్రామాల్లో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లను ప్రోత్సహించండి..
- ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు దీటైన సమాధానం చెప్పాలి..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించుకుందాం..
- కొత్త, పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి..
- కులగణన సర్వేకు అందరూ స్వచ్ఛందంగా సహకరించాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూరు/పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 12:

**పట్టణంలో కేంద్రంలోని చాంబర్ ఆఫ్** కామర్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన పెద్దవంగర మండల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కార్యకర్తలకే పార్టీకి పట్టుకొమ్మలు..అబద్ధపు ప్రచారాలు చేస్తూ పార్టీపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి.మీ గ్రామంలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ప్రోత్సహించాలి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మిగతా 2లో..





# రాచాల ఎఫెక్ట్

- ఆంధ్రా ప్రాంత ఉద్యోగుల రిలీవ్
- ఫిర్యాదు చేసిన 24 గంటల్లోపే స్పందించిన అధికార యంత్రాంగం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఆంధ్ర ప్రాంత ఎక్సైజ్ కానిస్టేబుళ్లను వెంటనే తెలంగాణ నుంచి బదిలీ చేయకుంటే ఆందోళన తప్పదని రాచాల యుగంధర్ గౌడ్ హెచ్చరించిన ఒక్క రోజులోనే సంబంధిత అధికారులు స్పందించారు. మిగతా 2లో..

# విలీనమా లేక.. బోర్డు ఎన్నికలా?

## త్వరగా తేల్చండి..

- సీఈవో, స్టాండింగ్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ పలు అంశాలపై చర్చ
- ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఎమ్మెల్యే

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-నవంబర్ 12:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేస్తారా, లేక బోర్డు ఎన్నికలు నిర్వహిస్తారా? అని, ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ప్రసాద్ చౌహాన్‌ను కలిసి కీలక అంశాలపై మిగతా 2లో..







# కార్యకర్తలే కాంగ్రెస్‌కి పట్టుకొమ్మలు..

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ..గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి.గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించి పార్టీ బలోపేతానికి కృషి చేయలి. నియోజకవర్గంలో యూత్ కు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని పక్క నియోజకవర్గాలో ఉన్న నాయకులు చెప్తున్నారు..ఆవిషయాన్నీ దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపులో చాలా కీలకం పార్టీ కోసం మీరు చేస్తున్న త్యాగాలు చూపిస్తున్న ఆదరణ ఇలాగే కొనసాగించాలని..పాలకుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపిన విధంగా విజయడాంక మోగించి, తొర్రుర్ మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుని వలె నిలబడాలని, ఏ కష్టం వచ్చిన మీ వెంట మేము ఉంటామని,కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు..గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకత్వం దిశ నిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కులగణన ఎట్టకేలకు రాష్ట్రంలో ప్రారంభమైంది.. కులగణన అనేది బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యలతో కూడిన అంశం..ఏఐసీసీ



అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణనపై ఖచ్చితమైన హామీ ఇచ్చారు..కులగణన చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా పెట్టి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చారు. కులగణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది..85 వేల మంది ఉద్యోగస్తులతో 06 తేదీ నుంచి కులగణనకు రంగంలోకి దిగింది. కులగణను దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తెలంగాణ కులగణన ఉండాలని అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల కుట్రను ఎప్పటి కప్పుడు తిప్పి కొట్టాలి... గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని స్థాయిలలో నాయకులు కులగణన సర్వేలకు పూర్తిగా సహకారం అందించాలి. ప్రజలలో చైతన్యం చేయడంతో పాటు రాజకీయ కుట్రలను తిప్పికొడుతూ కులగణన ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి. నవంబర్ 5న హైదరాబాద్ గాంధీయన్ నాలెడ్జ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మన రాహుల్ గాంధీ చెప్పిన అంశాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రుల ఆమోదంతో ప్రతిష్టాత్మకమైన తీసుకున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ ఎన్యుమలెటర్స్ తో వెళ్లి ప్రజలకు అవగాహన అందిస్తూ,ఎటువంటి సందేహాలు సమస్యలు ఉన్న నివృత్తి చేసి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని అన్నారు..నవంబర్ 06 తారీకు నుండి ఇంటింటికి సమగ్ర కులగణన హౌస్ లిస్టింగ్ సర్వే చేయడం ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల మంచి కోసం తీసుకున్న ఈ కార్యక్రమంలో మీరు ప్రతి గ్రామంలో కార్యకర్తలు పాల్గొనేలా చేయాలి.. నవంబర్ 20వ తారీఖు దాకా జరిగే ఈ కులగణన సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ చెర్మన్,బ్లాక్ మండల అధ్యక్షులు మండల ముఖ్యనాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# రాచాల ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి..)

మంగళవారం రిలీవ్ చేస్తూ మహబూబ్ నగర్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుళ్లు 11 ఏళ్లుగా నిబంధనకు విరుద్ధంగా పనిచేస్తున్నారని, దీంతో



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుళ్లు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని వెంటనే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్, ఆబ్కారీ అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. రాచాల ఫిర్యాదుపై స్పందించిన మహబూబ్ నగర్ జిల్లా ఎక్సైజ్ అధికారి 24 గంటల్లోపే వారి స్వంత రాష్ట్రానికి రిలీవ్ చేయడాన్ని హర్షిస్తూ తెలంగాణ ప్రాంత ఎక్సైజ్ కానిస్టేబుళ్లు రాజాల యుగంధర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విలీనమా లేక? బోర్డు ఎన్నికలా?

(మొదటిపేజీ తరువాయి..)

చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.... కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. 2015 తర్వాత కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు జరగలేదని, 2020లో మళ్లీ బోర్డు ఎన్నికలు జరగాల్సి ఉన్నా ఇన్ని సంవత్సరాలపాటు ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేయడంతో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇంకా కంటోన్మెంట్ యాజమాన్యంలో ఉన్న వాణిజ్యపరంగా ఉపయోగించే భవనాలపై పన్ను వసూలు చేయాలని దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, అలాగే పెండింగ్లో ఉన్న 900 కోట్ల రూపాయల సర్వీస్ చార్జెస్ కూడా ఇప్పించే ఏర్పాటు చేయాలని ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా చూడాలని కోరారు. ఇక రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రాంతంలో ఏర్పాటు చేయదలచిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం అనువైన భూమిని కేటాయించాల్సిందిగా కూడా కోరారు. అలాగే కంటోన్మెంట్ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతానికి నీటి సరఫరా ను ఒక ఎం జి డి పెంచి 5.9 ఎం జి డి నుండి 6.9 ఎం జి డి పెంపుదలకు సహకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రేవంత్ రెడ్డి గారి ఓ ఎస్ డి అజిత్ రెడ్డి గారికి కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ గారికి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి, వాటర్ వర్క్స్ సూపరిండెంట్ రాజ్ కుమార్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నీటి బిల్లులపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ విషయంలో సహకరించి బిల్లులలో డిస్కౌంట్ ఇవ్వడానికి అంగీకరించినందుకు కంటోన్మెంట్ సీఈవో గారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, నాగినేని సరిత, తేలు కుంట సతీష్, సంకి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవం



- కార్తీకదీపం వెలిగించి మొక్కులు చెల్లించుకున్న మహిళలు

భక్తుల సహాయ సహకారాలతో కనుల పండుగగా సాగిన దీపోత్సవం..

చరిత్రలో కని విని ఎరుగని రీతిలో వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆహ్లాద వాతావరణంలో భక్తి పారవశ్యంతో హరిహరుల నామస్మరణలతో మారు మ్రోగిన క్షిరగిరి ప్రాంగణం..

అలయ అధికారులు, పూజారులు చేసిన ఏర్పాట్లకు తన్మయత్వంలో పులకించిన భక్త జన లోకం..

సహకరించిన దాతలకు కృత్షతలు,



అభినందనలు తెలిపిన అధికారులు..

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 12

పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి భక్తుల సహాయ సహకారాలతో దేవాలయ కళ్యాణమంటప ప్రారంగణంలో మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య అత్యంత వైభవోపేతముగా లక్ష దీపోత్సవం, మహా అభిషేకం నిర్వహించారు. మహిళలు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. అనంతరం లక్ష దీపోత్సవంలో పాలకుర్తి మండలం ధర్దేపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి.సువర్ణ-సోమయ్య, ఇమ్మడి.ధనప్రియ-కిరణ్ ల ఆధ్వర్యం 1000 మందికి మహ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## దివంగత బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తిరుమల రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

దివంగత టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తిరుమలరావు పుట్టినరోజు సందర్భంగా నాచారంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని తిరుమల రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ నాయకులు విఠల్ యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, టేకులపల్లి రామచంద్రు, దాసరి కర్ణ, మరియు వివిధ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 12

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో గల జయశంకర్ సర్కిల్ వద్ద దాతల సహకారంతో ప్రతి మంగళవారం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ మంగళవారం దాతలు కే అక్షిత, సతీష్ ల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సిరికొండ విక్రమ్ మాట్లాడుతూ...దాతలు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఇంకా దాతలు ఎవరైనా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు.మానవసేవయే మాధవసేవని అన్నదానాన్ని మించిన మరో దానం లేదని అన్నదానం చేసినవారు ఇతిహాసాలు వేదాలు పురాణాలలో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించి ప్రసిద్ధి కెక్కారని అన్నారు. వివిధ గ్రామాల నుండి తొర్రూరు పట్టణానికి వచ్చే ప్రజలకు రోజువారి కూలీలకు ఈ అన్నదానం సద్వినియోగం అవుతున్నదని దీంతో మాకు ఎంతో సంతృప్తినిచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు మా శెట్టి జమున, ఎస్ అరుణ కే అక్షిత,ఎస్.లక్ష్మి,టీ జ్యోతి,భవాని ఈ.రమ్య,మండల అధ్యక్షులు కాసోజ్ సాయినాథ్ చార్యులు శ్రీధర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, షూస్, టై, బెల్ట్‌లు పంపిణి



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండలం కొండాపురంగ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, షూస్, టై, బెల్ట్ లు పంపిణి చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్,లి స్థానిక మాజీ సర్పంచ్ కొదటి దయాకర్ రావుమండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, తెరల యాకయ్య, గజవెల్లి ప్రసాద్, చిన్నల రాజబాబు, బసబోయిన సుధాకర్, ఎద్దు రమేష్, యూసఫ్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి-తొర్రూరు జాతీయ రహదారిపై వడ్డెకొత్తపల్లి బ్రిడ్జి సమీపాన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ

తల్లి,కొడుకు మృతి

మృతులు గంట్లకుంట్ల గ్రామం అమర్ సింగ్ తండావాసులు జాటోత్ వెంకన్న, తల్లి జాటోత్ వల్లమ్మ గా గుర్తింపు





పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 12

మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తల్లి కొడుకు మృతి చెందారు. మండల పరిధిలోని వడ్డే కొత్తపల్లి గ్రామ శివారులో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గట్లకుంట గ్రామ శివారు అమర్సింగ్ తండా కు చెందిన జాటోత్ వెంకన్న, శాంతమ్మ ఇద్దరు ద్విచక్ర వాహనంపై ఫంక్షన్ కు వెళ్లి వస్తున్నా క్రమంలో ఎదురుగా వేగంగా వస్తున్న కారు బైక్‌ను వేగంగా ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా లక్ష దీపోత్సవం

కార్తిక సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 12:

న్యూ బోయినపల్లి లోని భోళా శంకర ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని, ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్, స్థానిక నేతలు, భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ప్రతాప్ తో పాటు భక్తులు శివయ్య ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు దీపారాధనలో భాగంగా భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్, టీంకు గౌడ్, ముకేశ్ యాదవ్, రాధాకిషన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయం వైపు జిల్లా యంత్రాంగం ఉంటుంది

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 12



మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందుంటుందని, వారి సంక్షేమం కోసం అన్ని విభాగాలు పనిచేస్తాయని అన్నారు, మహబూబాబాద్, తొర్రూరు డివిజన్లో మొత్తం (46)ఎస్సీ ఎస్టీ కేసులకు ప్రభుత్వం తరపున వారికి 11 లక్షల 75 వేల రూపాయల నష్టపరిహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతినెల డివిజన్ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని,ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు,జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ విభాగం తరఫున ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటామని గ్రామస్థాయిలో క్షేత్రస్థాయిలో వారిపై దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు సేఫ్టీ ఎస్సీ ఎస్టీల సంక్షేమం మీద ప్రత్యేక కళాజాతులతో ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో (147) కేసులు నమోదయ్యాయనీ వివిధ కారణాలవల్ల (22) కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు,రేపు ఉదయం (అనగా) నవంబర్ 13 బుధవారం ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లాకు రానున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా తెలిపారు,ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్ , కృషణవేణి,సైదా నాయక్ డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిసిఒ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సభ్యులు నరసయ్య, సంజీవరావు, కిషన్ నాయక్, అశోక్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 12

గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడ్య రాము నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాము నాయక్ మాట్లాడుతూ అనేక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వాలు గుర్తించి,ఆదుకోవాలని కోరారు. నివేశన స్థలాలు, ఇళ్ల నిర్మాణం, హెల్త్‌కార్డుల వంటివి వెంటనే అందజేయాలని కోరారు. గత ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులు కూడ ఆసుపత్రుల్లో ఆమోదించడం లేదన్నారు.సమాజ అభివృద్ధిలో గిరిజన జర్నలిస్టులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, అణగారిన వర్గాల గొంతుకను వినిపిస్తున్నారని స్పష్టం చేశారు. గిరిజన జర్నలిస్టులకు ట్రైకార్, మాడా, ఐటీడీఏ ద్వారా ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జాటోత్ బాలాజీ నాయక్,డివిజన్ ఉపాధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, నాయకులు లింగా నాయక్,రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 12

కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కులనామాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కు వినతి పత్రం.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్ లో కేవలం వృత్తులకు కోడ్ లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమని తొర్రూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘీయులు వ్యతిరేకించారు..కుల ప్రాతిపదికన బిసి(బి) సీరియల్ నెం.21 లో విశ్వబ్రాహ్మణులుగా చేర్చి నటువంటి ప్రభుత్వం కులగణ న సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం సమంజసం కాదు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడ్ ను కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నోజు విజయకుమారాచార్యులు గారు తంగెళ్లపల్లి సోమ సత్తయ్యా చార్యులు, కల్లూరి నాగేంద్రాచార్యులు దేవరకొండ శ్రీనివాసాచార్యులు తంగె ళ్లపల్లి పూర్ణాచార్యులు దేవరకొండ కృష్ణ ప్రసాద్ తంగెళ్ల పెల్లి విష్ణు మామిండ్ల పల్లి నగేష్ ముత్తోజు వినయకుమారశర్మ పబ్బోజు ప్రవీణ్ శర్మ,మోత్కూరి శంకరాచార్యులు కృపాకరాచార్యులు దాసరోజు నాగేష్ దూది కట్ల ప్రకాశా చార్యులు పలువురు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల హస్తం



**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**- అధికారులపై దాడులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ**

**- కలెక్టర్ ,అధికారులపై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.**

**- బిఆర్ఎస్ పార్టీ నేతలు కేటీఆర్, నరేందర్ రెడ్డి దాడులకు ప్రోత్సహిస్తున్నారు**

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 12

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షులు అచ్చంపేటఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా లగాచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీల ఏర్పాటు కొరకై నిన్న వికారాబాద్ జిల్లాలో భూసేకరణ పై అభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , ఇతర అధికారులపై గ్రామ టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు దాడి చేయడం హేయమైన చర్య ప్రజాభిప్రాయ సేకరణ కు వెళ్లినటువంటి అధికారుల ఎదుట ప్రజల యొక్క అభిప్రాయాలను వారికి జరుగుతున్న అన్యాయాలను తెలుపవలసిన అవకాశం ఉన్నప్పటికీ. అంత మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలను ఉసిగొల్పి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ మరియు ఉన్నతాధికారులపై దాడులు పాల్పడ్డారు.ఇటువంటి దాడులకు ప్రేరేపించే టిఆర్ఎస్ పార్టీ నాయకులను గుర్తించి వారికి కట్టమైన శిక్ష విధించాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం... ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల యొక్క అభ్యంతరాలను తెలుపుకునే హక్కు స్వేచ్ఛ ఉంటుంది వాటిని పరిష్కరించే దానికి జిల్లా యంత్రాంగంమంతా అక్కడ ఉన్నప్పటికీ కూడా ఇటువంటి దాడులకు చేయడం సిగ్గుచేటు. పాల్పడిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతర జిల్లా మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గుర్తించి వారి పైన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ అదిలాబాద్ జిల్లా దామోదర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, గిరివర్ధన్ గౌడ్ పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**-నిర్లక్ష్యం చేస్తే ఆందోళన తప్పదు: సిపిఐ.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్నాయని అధికారులు వెంటనే చర్యలు చేపట్టి వేగం పెంచాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణలు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో సన్న దొడ్డు రకం కొనుగోలుకు 319 కేంద్రాలను తెరవాలని జిల్లా అధికారులు నిర్ణయించారన్నారు. నవంబర్ 11వ తేదీ వరకు 235 కొనుగోలు కేంద్రాలను తెరిచారని ఇంకా 84 కేంద్రాలు తెరవాల్సి ఉందన్నారు. 235 కేంద్రాలను తెరిచినప్పటికీ కేవలం ఎనిమిది కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించటం, నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఖాళీ సంచులు, టార్పలిన్ లు, ప్యాడీ క్లీనర్లు, సన్నవడ్లు గుర్తించే మిషన్లు, కేంద్రాలకు రాలేదని రైతులు చెబుతున్నారన్నారు. గ్రామాల్లో ఆరబెట్టినందుకు రైతులకు కల్లాలు లేక రోడ్లపై ఆరబోస్తే కేసులు పెడుతున్నారని, కేంద్రాల్లో ఆరబెడదామంటే స్థలాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తేమశాతం పేరుతో కేంద్రాల్లో ధాన్యం కొనకపోవటంతో రైతులు సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్కు రూ. 2320, ధర 500 బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ రూ.2100,2200 లకే మిల్లర్లకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయని పక్షంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సమీకరించి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, జయమ్మ, చిన్న కుర్మయ్య పాల్గొన్నారు.